www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

ఆదివారం


25 మే 2025


విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రెజకీయాలు, సామాజిక అంశలపై అవగాహన ఉండి.. రెయగల వెరికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003





# విజృంభిస్తున్న కరోనా!

## కలవర పెడుతున్న కొత్త వెరియంట్..

2లో

## పెరుగుతున్న కేసులు!

- జేఎన్–1 ప్రమాదకరం కాదంటున్న వైద్యులు
- జాగ్రత్త వహించాల్సిందేనంటూ హెచ్చరిక
- పలు రాష్ట్రాలకు కేంద్ర ఆరోగ్య శాఖ అలర్ట్ జారీ
- ఢిల్లీలో 23, కేరళలో 273, కర్నాటకలో 35, మహారాష్ట్రలో 95, అహ్మదాబాద్ లో 39, హైదరాబాద్ లో 1కేసు నమోదు..

# మోదీ సంకల్పానికి సెల్యూట్

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



- 2047 భారత్ ను సూపర్ పవర్ గా, నెంబర్ వన్ నిలబెట్టే పనిలో ప్రధాని
- ఆపరేషన్ సింధూర్ అభినందనీయం

**న్యూఢిల్లీ :**

పహల్గాంలో మారణకాండ సృష్టించిన ఉగ్ర వాదానికి వ్యతిరేకంగా భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ నిర్వహించినందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, భారత సైన్యానికి అభినందనలు తెలిపారు. 1971లో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ నాయకత్వంలో పాకిస్థాన్ ను ఓడించి, ఆ దేశాన్ని రెండు ముక్కలుగా చీల్చిన చరిత్రను గుర్తు చేశారు. 2047 నాటికి మన భారత దేశాన్ని సూపర్ పవర్ గా, నెంబర్ వన్ గా నిలబెట్టాలన్న మోదీ సంకల్పాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. శనివారం ఢిల్లీలో జరిగిన నీతి అయోగ్ సమావేశంలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. 'వికసిత భారత్' ప్రణాళికను రూపొందించడం అభినందనీయమని సీఎం అన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైందని, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ రూపొందించామని సీఎం ప్రకటించారు. తెలంగాణ రైజింగ్ విజన్ లోని నాలుగు కీలక అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించారు. పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, వరల్డ్ క్లాస్ ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తామన్నారు. తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన, బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు, ఎస్సీల ఉప వర్గీకరణకు ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందన్నారు. తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసి కార్యాచరణలో పెట్టినట్లు చెప్పారు.అభివృద్ధిలో, సంక్షేమంలో ఆయా వర్గాలకు న్యాయమైన వాటా ఇవ్వాలన్నది తమ సంకల్పమన్నారు. అందుకే తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల గణన చేపట్టాం. బీసీలకు విద్య, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ ఉపకులాల వర్గీకరణ.. ఈ రెండు చరిత్రాత్మక నిర్ణయాలను దేశంలోనే మొట్టమొదటగా తెలంగాణ అమలు చేయడం గర్వంగా ఉందన్నారు. దేశవ్యాప్త కుల గణనకు కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి స్వాగతించారు. కులగణనలో తెలంగాణ అనుభవాలను

మిగతా 2లో

# ఏసీబీ వలలో చిక్కిన సర్వేయర్




**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లా కడెం మండల రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్ గా పని చేస్తున్న ఉమాజీ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా శనివారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. మండలంలోని గంగాపూర్ గ్రామానికి చెందిన గుగ్లావత్ ప్రభాకర్ అనే రైతు తన తండ్రి మరణానంతరం ఐదు ఎకరాల భూమి(సర్వే రిపోర్ట్) పట్టా మార్పిడి కోసం సర్వేయర్ ను కలిశారు. కడెం మండల రెవెన్యూ సర్వేయర్ ఉమాజీ ఎకరాకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.25 వేలు డిమాండ్ చేశారు. రూ.20వేలకు ఒప్పందం కుదిరింది. అందులో నుండి రూ.12 వేల గత నెల 28 న ఇచ్చారు. మరో రూ.8 వేల కోసం నిత్యం వేధిస్తుండగా రూ.7వేలు శనివారం ఇస్తానని చెప్పాడు. అనంతరం బాధితుడు ప్రభాకర్ ఏసీబీ ని ఆశ్రయించాడు. వెంటనే స్పందించిన ఏసీబీ అధికారులు ఆదిలాబాద్ జోన్ ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో సర్వేయర్ ఉమాజీకి మండల రెవెన్యూ కార్యాలయంలో బాధితుడు డబ్బులు రూ.7 వేల రూపాయలు ఇస్తుండగా ఏసిబి అధికారులు పట్టుకున్నారు. నిందితుడు సర్వేయర్ ఉమాజీ ను అదుపులోకి తీసుకొని ఏసిబి అధికారులు విచారిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. ప్రభుత్వ అధికారులు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కడ లంచం అడిగినా అవినీతి నిరోధక శాఖ కార్యాలయం టోల్ ఫ్రీ నెంబర్ 1064 నెంబర్ లో సంప్రదించాలని ఏసీబీ డీఎస్పీ విజయ్ కుమార్ కోరారు.



# మండల బ్లాక్, అధ్యక్ష పదవులకు నామినేషన్లు

**కలంజ్యోతి, మల్యాల :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం చేయడానికి పీసీసీ ఆదేశాల మేరకు మండల అధ్యక్ష, వివిధ గ్రామ అధ్యక్ష, బ్లాక్ అధ్యక్ష పదవులకు నాయకుల నుంచి తమ పూర్తి బయోడేటాను టీపీసీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ వైద్యుల అంజన్ కుమార్ కు పార్టీ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ మల్లేశ్వరిగౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, దారం ఆదిరెడ్డి, ముత్యాల రామలింగరెడ్డి, తోట్ల చంద్రశేఖర్, సంత ప్రకాష్ రెడ్డి, మ్యాక లక్ష్మణ్, కంచర్ల లక్ష్మణాచారి, నాగుల పేట సంజీవ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, నరసింహారెడ్డి, తిరుపతిరెడ్డి, రాజురెడ్డి, కనకట్ల జలంధర్, ముప్పారపు సాగర్, మిల్ట్రీ శీను, నక్క అనిల్, సుల్తాన్ సుదర్శన్, కటకం వినయ్, గుర్రం వెంకన్న, వెంకటేష్, మర్రి లక్ష్మణ్, దూడం రామాంజనేయులు, చిరుత మారుతి, తాళ్ల హరినాథ్, ఎండి ఇమామ్, వీరబత్తిని ప్రసాద్, వీరబత్తిని ప్రతాప్, సదాశివరెడ్డి, కంటే అరుణ్, బాలే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .



# విజృంభిస్తున్న కరోనా!



**న్యూ ఢిల్లీ:** కరోనా వైరస్ రిటర్న్ తీసుకుంది. మారోమారు మరోమారు కోరలు చాస్తోంది. ఢిల్లీ, ముంబాయి సహా పలు ప్రధాన నగరాల్లో కరోనాకు సంబంధించిన కేసులు నమోదవడం కలకలం సృష్టిస్తుంది. మూడేళ్లలో తొలిసారిగా మే నెలలో ఢిల్లీలో 23 కరోనా కేసులు నమోదయ్యాయి. మహారాష్ట్ర, కేరళ, తమిళనాడు, కర్నాటకల్లోనూ కేసులు నమోదయ్యాయి. కేంద్రం దేశంలోని అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ను అలర్ట్ చేసింది. కొత్త కేసులు నమోదవుతున్న తరుణంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను చేసుకోవాలని ఆయా రాష్ట్రాల వైద్యమంత్రిత్వ శాఖలకు ఆదేశాలు జారీ చేసింది. కాగా.. ప్రస్తుతం నమోదవుతున్న కరోనా రోగులలో లక్షణాలు చాలా తేలికపాటిగా ఉండడం ఉపశమనం కల్పించడమేనని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం నమోదవుతున్న కేసుల వల్ల ప్రాణనష్టం లేదన్నారు. అదే సమయంలో దక్షిణాసియాలో కొవిడ్ జేఎన్-1 వేరియంట్ వ్యాప్తి చెందుతుందని ఆందోళన వ్యక్తం అవుతుంది. గత కొన్ని రోజుల క్రితమే డబ్ల్యూహెచ్ వో (వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) కూడా కరోనా వ్యాధి పట్ల పలు దేశాలను అప్రమత్తం చేసింది. ఇక చైనా నుంచి వచ్చే పర్యాటకులకు పలుదేశాల ఏయిర్ పోర్ట్ లో బాడీ స్కాన్, మెడికల్ చెకప్ లు తప్పనిరి చేసింది.

**నాలుగు రోజుల్లో కోలుకుంటున్న రోగులు..**

కాగా జేఎన్-1 వేరియంట్ తక్కువ తీవ్రత ఉంటూ నాలుగు రోజుల్లోనే రోగి కోలుకుంటున్నట్లు వైద్యులు ప్రకటించారు. ఈ సమయంలో జ్వ ముక్కు కారటం, గొంతునొప్పి, తలనొప్పి, అలసట తదితర లక్షణాలు కనుగొన్నట్లు వివరించారు. ఆయా రాష్ట్రాల్లోని ఆసుపత్రుల్లో పడకలు, ఆక్సిజన్ సిలిండర్లు, పరీక్షా కిట్లు, వ్యాక్సిన్లు సిద్ధం చేసుకున్నారు. సాధారణ ఇన్ ఫ్ల్యూయేంజా కాబట్టి భయపడాల్సిన అవసరం లేదని తగిన జాగ్రత్తలు మాత్రం పాటించాల్సిందేనని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. ఢిల్లీలోని ఎన్ సీఆర్, నోయిడా, ఘజియాబాద్ లలో కరోనా కేసులు నమోదయ్యాయి. శనివారం కూడా నోయిడాలో ఒక కేసు నమోదైనట్లు అధికార వర్గాలు వివరించారు.

**కేరళలో అత్యధికం..**

మే నెలలో కేరళలో అత్యధికంగా 273 మంది ఈ వైరస్ బారిన పడ్డారు. దీంతో కేరళ ప్రభుత్వం, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. మాస్క్ తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. కర్ణాటకలో 35, మహారాష్ట్రలో 95, థానేలో 10, అహ్మదాబాద్ లో మే నెలలో 39, హైదరాబాద్ లో కూకట్ పల్లి ప్రాంతానికి చెందిన వైద్యుడికి కరోనా పాజిటివ్ వచ్చినట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. కాగా, కరోనా ప్రస్తుతం భారత్ లో పెద్దగా ప్రభావం చూపనప్పటికీ, తక్కువ కేసులు నమోదవుతున్నా, పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచించారు. ప్రస్తుత కరోనా జెఎన్-1 వేరియంట్ అని నివేదికలు చెబుతున్నాయని, పెద్దగా ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

# మోదీ సంకల్పానికి సెల్యూట్

మొదటిపేజీ తరువాయి

పంచుకునేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2028 నాటికి రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర ఉండేలా విధానాలు రూపొందించినట్లు సీఎం ప్రకటించారు. మహాలక్ష్మీ ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల రుణాలు, మహిళా సంఘాలకు పాఠశాలల నిర్వహణ, శిల్పారామంలో 100 స్టాళ్లతో మహిళా బజార్ అంశాలను ప్రధానంగా ప్రస్తావించారు. సాగు కోసం రైతు మళ్లీ అప్పుల పాలు కాకూడదన్న ఉద్దేశంతో రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు రూ.12 వేల సాయం చేస్తున్నామని చెప్పారు. బియ్యానికి మద్ధతు ధరకు అదనంగా క్వింటాల్ కు రూ.500 చెల్లించి వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నామన్నారు. రైతుకు చేదోడుగా ఉండే వ్యవసాయ కూలీకి రూ.12 వేల ఆర్థిక సాయం చేస్తున్నామన్నారు. నేడు వరి ఉత్పత్తిలో దేశంలో తెలంగాణ నెంబర్ వన్ గా ఉందని సీఎం వెల్లడించారు. గత ఏడాది 2.90 కోట్ల టన్నుల ఉత్పత్తిని సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు వివరించారు. ఈ నేపథ్యంలో రైతుల కోసం చేసే వ్యయాన్ని సంక్షేమ కోణంలో కాక... ఆహార సంపద సృష్టికి పెడుతున్న పెట్టుబడిగా చూడాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

**తెలంగాణ రైజింగ్ – 2047 విజన్...**

2047 నాటికి ఇండస్ట్రీ, ఇన్ ఫ్రా విషయంలో అంతర్జాతీయ నగరాల సరసన తెలంగాణను నిలబెట్టే భవిష్యత్తు లక్ష్యంతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ ఎంచుకున్నట్లు చెప్పారు.ఈ లక్ష్య సాధనలో తొలి అడుగుగా.. ఏడాదిన్నర కాలంలో అమెరికా, జపాన్, సింగపూర్, దక్షిణ కొరియా, దావోస్ (స్విట్జర్ లాండ్) దేశాలలో పర్యటించి రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తాన్ని మూడు జోన్లుగా విభజించి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని, తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ తెలంగాణగా విభజించి వృద్ధి సాధిస్తామన్నారు. తెలంగాణలో కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్ విభాగాల్లో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్, మెట్రో రైల్ సెకండ్ ఫేజ్, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మాన్యూఫాక్చరింగ్ హబ్, అగ్రిబేస్డ్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామన్నారు. సబర్మతీ రివర్ ఫ్రంట్, గంగా పునరుద్ధరణ ప్రాజెక్ట్ మాదిరిగా తెలంగాణలో మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయాలనే ఆలోచన ఉందని, మెట్రో సెకండ్ ఫేజ్, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులు ప్రస్తుతం డీపీఆర్ ల స్టేజ్ లో ఉన్నాయి. 'వికసిత భారత్ లక్ష్య సాధన మనందరి ఆశయం. అందులో తెలంగాణ కీలక పాత్ర పోషించాలని మా ఆకాంక్ష. "నేషన్ ఫస్ట్ పీపుల్ ఫస్ట్" అన్న ప్రాధాన్యతతో ముందుకు వెళుతున్నాం. ఈ దేశం రాష్ట్రాల సమాఖ్య. కేంద్రం సహాయ సహకారం మద్దతు లేకుండా తెలంగాణ రైజింగ్ విజన్ అమలు చేయలేం. తెలంగాణ సమగ్రాభివృద్ధికి సహకరించండి, వికసిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ మొదటి వరుసలో ఉంటుందని మాట ఇస్తున్నాను..' అని సీఎం రేవంత్ రెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

# వేపమందుతో చీడపీడల నివారణ

- తక్కువ ఖర్చు అధిక ప్రయోజనం
- వేప గింజల సేకరణకు మే జూన్ నెలలు అనుకూలం
- హత్నూర మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్

**కలంజ్యోతి, నర్సాపూర్ :** వ్యవసాయ పంటలలో వేప ఎరువు ఎంతో విశిష్టత కలిగి ఉందని హత్నూర మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ సూచించారు. వేప మందుతో చీడపీడల నివారణ పై ప్రత్యేక కథనం. రైతులు రసాయన ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులు వేపను వాడితే ఎంతో మేలు జరుగుతుందని వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ వివరించారు. ఇంకా ఆయన మాటల్లో వేపలో ఉండే అజాడి రెక్కిన్ అనే పదార్థం వికర్షణంగా పనిచేస్తుంది. దీని ఘాటైన వాసన చేదు రుచికరంగా పైరును ఆశించడానికి పురుగులు ఇష్టపడవు పురుగులు ఆహారాన్ని తినడానికి విముకుత చూపుతాయి. సంతాన ఉత్పత్తి కోల్పోయి గుడ్డు పెట్టే శక్తి తగ్గిపోతుంది. పురుగు అన్ని జీవిత దశలపై దీని ప్రభావం ఉంటుంది. వేప రసాయనాల వల్ల పురుగు సహజ శత్రువులకు ఎలాంటి హాని కలగదు. వేప ఉత్పత్తులు పురుగులను నేరుగా చంపకపోయినా ఉత్పత్తులు పురుగులను నేరుగా చంపకపోయినా వాటి నియంత్రణకు తోడ్పడుతాయి.



**వేప ఉత్పత్తులు....**

వేప గింజ నుండి తీసిన తైలం పర్యావరణ మిత్ర జీవ సస్యరక్షణ మందుగా ఉంటే కీటక నాశనిగా, శీలింద్ర నాశనిగా ఉపయోగపడుతుంది. ముందుగా నీటిలో 200 గ్రాముల సబ్బు పొడి వేసి బాగా గిల కొట్టి నురుగు వచ్చిన తర్వాత వేప నూనె కలపాలి. ఇది మొక్కలపై పిచికారి చేయడం వల్ల కాయ తోలుచు పురుగు, రసం పీల్చు పురుగు, ఆకు తినే పురుగులు నివారించవచ్చు.

**వేప పిండి...**

వేప గింజల నుంచి నూనె తీయగా మిగిలిన పిప్పిని వేపపిండి లేదా చెక్క అంటారు. వేప పిండి లో 5.2 శాతం నత్రజని, 1.1 శాతం భాస్వరం 1.1 శాతం పొటాషియం ఉంటాయి. వేప పిండిని ఎకరాకి ఒకటి నుంచి రెండు క్వింటాళ్ల వరకు వేయవచ్చు. భూమిలో హాని చేసే పురుగుల నిర్మూలనకు వేప పిండి బాగా పనిచేస్తుంది. దుక్కి దున్నే సమయంలో దీన్ని సాల్లాల్లో వేయవచ్చు. నారు మడిలో విత్తనాలు జల్లే ముందు వేప పిండి వేస్తే కూడా చాలా ప్రయోజనం ఉంటుంది.

**వేప ద్రవం...**

నీడలో బాగా ఎండిన 5 కేజీల వేప గింజలను మెత్తగా రుబ్బి పిండి చేయాలి. దీనిని ఒక మూటలో కట్టి 10 లీటర్ల నీటిలో1012 గంటలు నానబెట్టాలి. తర్వాత నీటిలో మూటను ముంచి పట్టుకొని 1ం20 నిమిషాలు కషాయాన్ని పిండాలి. ఈ ద్రవాన్ని పలుచని గుడ్డలో వడపోయాలి. వడపోసిన ద్రవానికి 100 గ్రాముల సబ్బు పొడిని కలపాలి. ఈ వేప కషాయాన్ని 100 లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరం పొలంలో సాయంత్రం సమయంలో పంటపై పిచికారి చేసుకోవాలి. నిల్వ ఉంచరాదు వేప ద్రవాన్ని అన్ని పంటల్లోనూ నారు మడిలో ను పండ్ల తోటలకు వాడుకోవచ్చు.



– శ్రీనివాస్, ఏవో

**వేప గింజల సేకరణలో జాగ్రత్తలు...**

వేప చెట్టు నుండి పడిన పండ్లను మాత్రమే సేకరించాలి.

మే, జూన్ నెలలో పండ్ల సేకరణకు సరైన సమయం.

సేకరించిన పండ్లను బాగా శుభ్రం చేసి నీడలో ఆరబెట్టాలి.

నీడలో ఆరబెట్టిన వేప పండ్ల నుండి ఎప్పటికప్పుడు గింజలను వేరు చేసుకోవాలి.

దానికోసం పండ్లను నీళ్ల తొట్టిలో వేసి రాత్రంతా నానబెట్టి మరుసటి రోజు పండ్లను గింజలను వేరు చేయాలి.

వేప గింజలను ఒక సంవత్సరం కంటే ఎక్కువ నిల్వ చేయరాదు.

వేప గింజలను ఎండలో పెట్టవద్దు.

వేప గింజలను పాల్దిన్ సంచిలో నిల్వ చేయవద్దు.



# కొండగట్టు అంజన్న ఆదాయంరూ.1.51కోట్లు

## ఆలయ ఈవో శ్రీకాంత్ రావు

**కలంజ్యోతి, మల్యాల :** రాష్ట్రంలోని జగిత్యాల జిల్లా మాల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ని కొండగట్టు శ్రీఆంజనేయ స్వామి దేవస్థానంలో ఈ నెల 20 నుంచి 22 వరకు మూడు రోజుల పాటు జరిగిన హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలలో దీక్షపరులు, సామాన్య భక్తులు వివిధ టికెట్ల కొనడం ద్వారా ఆలయానికి సమాకూరిన ఆదాయ వివరాలను ఆలయ ఈవో శ్రీకాంత్ రావు వెల్లడించారు.

లడ్డు ప్రసాదాల ద్వారా రూ.79.14లక్షలు,
పులిహోర ప్రసాదాల ద్వారా రూ.10.45లక్షలు
దీక్ష విరమణ ద్వారా రూ.30.56 లక్షలు
కేశ ఖండన ద్వారా రూ.8.51లక్షలు
శీఘ్ర దర్శనం ద్వారా రూ.23.04 లక్షలు

మొత్తం రూ.1.51 కోట్లు సమకూరినట్లు వెల్లడించారు. ఇది గత సంవత్సరము కంటే అధికమని వివరించారు. హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలకు సహకరించిన స్థానిక చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కలెక్టర్ సత్యప్రసాద్, ఎస్పీ అశోక్ కుమార్, వివిధ శాఖల అధికారులకు శ్రీకాంత్ రావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# పాత్రికేయుడికి పరామర్శ


**కలంజ్యోతి, చెన్నారావుపేట :** నర్సంపేట రూరల్ లో ప్రముఖ పత్రికకు సీనియర్ రిపోర్టర్ గా పనిచేస్తున్న పిట్టల కుమార్ తల్లి పిట్టల విజయ అనారోగ్యంతో ఆదివారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు విజయమ్మ మృతదేహాన్ని సందర్శిం నివాళులర్పించారు. కుమార్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మండల అధ్యక్షులు నామాల సత్యనారాయణ, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు, జెడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రఫీ, కుసుమ నరేందర్ పాల్గొన్నారు.

# ముద్దసాని పార్థీవ దేహానికి నివాళ్లు..



**కలంజ్యోతి, చెన్నారావుపేట :** చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి పార్ధీవ దేహానికి నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. నెక్కొండ మండలం ముదిగొండ గ్రామానికి చెందిన ముద్దసాని సత్యనారాయణ రెడ్డి చెన్నారావు పేట మండల సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించారు. కాగా.. శుక్రవారం ఉదయం గుండెపోటు రాగ వరంగల్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. కాగా.. శనివారం ఉదయం ఆయన స్వగృహం వద్ద ముద్దసాని పార్థీవ దేహానికి పాల్వాయి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మాధవరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

అలాగే మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ముద్దసాని భౌతికకాయానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, పీఏసీఎస్ చైర్మన్లు చెట్టు పెల్లి మురళీధర్ రావు, సుకినే రాజేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి పత్తినాయక్, చెన్నారావుపేట మండల ఇంచార్జి బాల్నె వెంకన్న, సొసైటీ వైస్ చైర్మన్ చింతకింది వంశీ, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాకు ప్రతి ఒక్కటి విలువైనదే..

నటి అనసూయ  గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అక్కర్లేదు. ఈ నటి బుల్లితెరపై తన కెరీర్ స్టార్ట్ చేసి.. ప్రస్తుతం వెండితెరను ఏలుతోంది. ప్రముఖ హీరోల సినిమాల్లో ప్రధాన పాత్రల్లో అవకాశాలు దక్కించుకుంటూ జనాల్లో ఫుల్ క్రేజ్ సొంతం చేసుకుంది. ఇటీవలే ఈ యాంకర్ కొత్త ఇంట్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన విషయాన్ని అనసూయ సోషల్ మీడియా ద్వారా అభిమానులతో పంచుకుంది. అలాగే కొత్త ఇంట్లో మరో శుభకార్యం కూడా నిర్వహించి.. అతిథుల్ని ఆహ్వానించింది. అనసూయ పెద్ద కొడుకుకు ఉపనయనం కార్యక్రమాన్ని నిర్వహించింది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని తన కొడుకు శౌర్య భరద్వాజ్‌కు సంప్రదాయ పద్ధతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను కూడా సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది. ఇదంతా పక్కన పెడితే.. అనసూయ తాజాగా నెట్టింట మరో పోస్ట్ పంచుకుంది. పూర్తిగా సంప్రదాయ లుక్‌లో దర్శనమిచ్చి తెలుగు ప్రేక్షకుల్ని మరింత ఆకట్టుకుంది. ఈ పిక్స్ షేర్ చేసి..“సాంప్రదాయకంగా ధరించిన 9 గజాల చీర లాంటిది ఏదీ లేదు. దీనిలో సవాళ్లు కూడా ఉన్నాయి. ఉదాహరణకు 16 గంటల పాటు షూటింగ్ చేయడం.. అలాగే సరైన వ్యవధిలో మూత్ర విసర్జన చేయలేకపోవడం లాంటివి ప్రాబ్లమ్స్ ఎదుర్కోవాల్సి ఉంటుంది. కానీ ఈ పోరాటంలో ప్రతి ఒక్కటి నాకు. విలువైనది ఎందుకంటే నాకు ఈ లుక్ గురించి ప్రతిదీ ఇష్టం”. అని రాసుకొచ్చింది.

